



Published from Hyderabad,

సోమవారం, 06 నవంబర్ 2023

వెల రూ.5/-

# తెలంగాణ జ్వాల

ఎడిటర్: కె.విజయ్‌కుమార్ సంపుటి : 01 సంచిక : 01

తెలుగు దినపత్రిక

పేజీలు : 04

Gmail : telanganajwala.daily@gmail.com

fallow us on : facebook&twitter/telanganajwaladaily

Circulated at Hyderabad, Rangareddy, Warangal, Karimnagar, Khammam, Nalgonda, Nizambad, Medak, Adilabad, Mahaboobnagar.





## నాకు జన్మనిచ్చిన మల్లాపూర్‌కు రుణపడి ఉంటా..

**ఉప్పల్ బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి**



హైదరాబాద్ నవంబర్ 5 (తెలంగాణ జ్వాల)

మల్లాపూర్ డివిజన్, పఠాన్ బస్తిలో, అల్తాఫ్, మునీరుద్దిన్ ఆధ్వర్యంలో, మల్లాపూర్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు లిఆత్మీయ సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యతిథిగా బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో కేసీఆర్ దయవల్ల మైనారిటీస్ చాల సంతోషంగా ఉన్నారని హర్షం వ్యక్తం చేస్తూ, షాదిముబారక్ లాంటి పథకంతో ఎంతోమంది జీవితాల్లో వెలుగొచ్చిందని, రాబోవు ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి బండారి లక్ష్మారెడ్డిని అత్యంత భారీ మెజారిటీతో గెలిపించుకుంటాం అంటూ తమ పూర్తి మద్దతు ప్రకటిస్తూ, తమ బస్తీలో ఉన్న పలు సమస్యలు బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, మల్లాపూర్ తాను పుట్టున ఉరంటూ గుర్తుచేశారు. తన దృష్టికి తీసుకొచ్చినటువంటి సమస్యలన్నీ తప్పకుండా పరిష్కరిస్తానని హామీనిచ్చారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని, మల్లాపూర్ డివిజన్ మరింత అభివృద్ధి చెందాలంటే, ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగరాలని, అందరూ కారు గుర్తుకు ఓటు వేసి తనని భారీ మెజారిటీతో గెలిపియ్యాలని కోరారు.

## వరంగల్ తూర్పులో నరేందర్ విజయం కోరుచూ కాలనీలో ప్రచారం



వరంగల్ జిల్లా నవంబర్ 5 (తెలంగాణ జ్వాల):

వరంగల్ తూర్పు నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థి స్థానిక ఎమ్మెల్యే నరేందర్ విజయం కోరుతూ ఆదివారం పలు కాలనీలో 28వ డివిజన్ కార్పొరేటర్ గందే కల్పనా నవీన్ ఆ ధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు డివిజన్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నరేందర్ ఆధ్వర్యంలో వరంగల్ తూర్పు నియోజవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని అన్నారు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ సందర్భంగా స్థానికులు నరేందర్ విజయంనకు కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మికి రమేష్ బాబు కొలిపాక శ్రీనాథ్‌తో పాటు డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# నరేందర్ గెలుపునకై..

# కదం తొక్కిన ఖిల్లా..



- ఎమ్మెల్యే నరేందర్‌కు మద్దతుగా భారీగా తరలివచ్చిన ఖిలా వరంగల్ ప్రజానీకం
- పూలు చల్లుతూ మెట్టు దర్వాజ వద్ద ఘనస్వాగతం
- కారు గుర్తుకే మన ఓటు,జై నరేందర్ నినాదాలతో దద్దరిల్లిన ఖిలా కోట.. బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు

వరంగల్ జిల్లా నవంబర్ 5 (తెలంగాణ జ్వాల)

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 38వ డివిజన్లో కార్పొరేటర్ బైరబోయిన ఉమా దామోదర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమానికి సుమారు 2వేల మందితో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్ కు ఖిల్లా ప్రజలు ఘనస్వాగతం పలికి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అగర్తల రోడ్డుకు ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో కాంగ్రెస్ బీజేపీ పార్టీలకు చెందిన కొప్పుల క్రాంతి, పద్మ, ఆకుల వెంకటేశ్వర్లు,సుంకరి రాజు,బోనగోరి నరేష్, రంజిత్, బొల్లం తిలక్,హరిప్రసాద్,హరీష్ తో పాటు సుమారు 80కుటుంబాలు నేడు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...

-77 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో 55 సంవత్సరాలు కాంగ్రెస్ పాలకులు పరిపాలించారు 11 సార్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ తెలంగాణకు,వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధి నోచుకోకోకుండా చేశారు

-వరంగల్ కు ఆసరాగా ఉన్న అజంజాహి మిల్స్ కాంగ్రెస్ అమ్ముకుని మనకు ఉపాది లేకుండా చేశారు కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ మెగా టెక్స్టైల్ పార్కు ఏర్పాటు చేసి మూడు కంపెనీలు నెలకొల్పి మన నియొకవర్గానికి 10వేల ఉద్యోగాలు వస్తాయి

-కేసీఆర్ అన్ని వర్గాలకు అండగా మేనిఫెస్టో లో ఆసరా పెన్షన్ 2వేల నుండి 5వేలకు,వికలాంగుల పెన్షన్ 4వేల నుండి 6వేలకు పెంచుతున్నాం

-సౌభాగ్యాలక్ష్మి ద్వారా 3వేల రూపాయలు మహిళలకు అందిస్తాం

-రైతులకు రైతుబంధు 16000వేలకు పెంచుతున్నాం

-ఆరోగ్యశ్రీ ద్వారా 15లక్షల వైద్యం చేసుకునే వేసులు బాటు

-గ్యాస్ 400వందలకు అందిస్తాం

-తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి కేసీఆర్ బీమా అందిస్తాం

-ప్రతి ఇంటికి సన్నబియ్యం ఇలా అన్ని వర్గాలకు కేసీఆర్ చేయూత అందించే విదంగా మేనిఫెస్టో రూపొందించారు

-మన భవిష్యత్తు కోసం కలెక్టరేట్, బస్ స్టేషన్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఇన్నర్ రింగ్ రోడ్ 7 గురుకుల పాఠశాలలు 24 అంతస్తుల హాస్పిటల్ ఇలా మరెన్నో అభివృద్ధి పనులు చేసాను

-11సార్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పాలకులు ఖిలా వరంగల్‌లో విద్య వైద్యం మంచినీళ్లు,కమ్యూనిటీ హాల్స్, రోడ్లు, మోరీలు గతపాలకులు ఎందుకు పూర్తి చేయలేదు

-తెలంగాణ సాదించుకున్నాక ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన ఒక ఉద్యమ బిడ్డలు ఎమ్మెల్యే,కార్పొరేటర్లు అయ్యిర్రు

-ఇప్పుడు వచ్చే నాయకులు ఆగార్తల రోడ్డు మేము పోసినం అని చెప్పుకుంటుర్రట మందికి పుట్టిన బిడ్డ మన బిడ్డ అని చెప్పుకునేందుకు వారికే విజ్ఞత ఉండాలి

-కూరగాయలు మార్కెట్‌లో మన ఖిలా వరంగల్ కూరగాయలు అమ్మకునే వారికి అవకాశం కల్పించా

-ప్రభుత్వం ఉద్యోగాల నోటిఫికేషన్ ఇస్తే మన బిడ్డలు ఉద్యోగం సంపాదించాలని 110రోజుల పాటు కోచింగ్, భోజనం, మెటీరియల్ అందించాం

-కరోనా కష్టకాలంలో 25వేళ మందికి నిత్యావసర సరుకులు పంపిణీ చేసి బెడ్స్,ఇంజెక్షన్స్ అందించాం.

-కరోనా కష్టకాలంలో కనిపించని నాయకులు నేడు ఓట్లకోసం వస్తున్నారు మరి ఇంనేడ్లు విల్లు ఎక్కడ పోయారు

-నేను ఇక్కడ పుట్టి ఇక్కడే పెరిగిన బిడ్డను

500వందల నౌకరితో ప్రారంభం అయిన నా జీవితం నేడు కష్టపడి ఎమ్మెల్యే స్థాయికి ఎదగాను

నేను లోకల్ వాళ్లు ఒకరు వంచనగిరి మరొకరు వర్ధన్నపేట నుండి వచ్చిన వాళ్ళు వాళ్లకు మన బాధ ఎట్లా తెలుస్తది అందుకే నన్ను ఎన్నుకోండి అండర్ బ్రిడ్జి దగ్గర అందుబాటు లో ఉంట

-పడమర మధ్య కోటలో కావాల్సిన అభివృద్ధి చేశా వాటర్ ట్యాంక్ ఏర్పాటు మిగిలి ఉంది అది పూర్తి చేస్తా

-పాస్ పుస్తకాల సమస్య ఉంది ఎన్నికలు అవ్వగానే ఒక్కరూపాయి ఖర్చు లేకుండా వారందరికి పాస్ పుస్తకాలు అంధించే దిశగా సాగుతాం

-పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తాం

-41 గుడిసె సెంటర్లో గొప్పగా అభివృద్ధి చేసి పట్టాలను అందిస్తున్నాం

-రింగ్ రోడ్డు చుట్టూ కంపెనీలు ఏర్పాటు చేసి మన మన బిడ్డలకు ఉపాది దొరికే విదంగా చూస్తాము

కారు గుర్తుకు ఓటు వేసి నాకు భారీ మెజారిటీ అందించండి మరింత అభివృద్ధి చేస్తా. నన్నారు








